


## తాటిపర్తి కృషితో ట్యాంకర్ బిల్లులు మంజూరు

- వైసిపి కేడర్ లో జోష్...!!

2లో


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

మార్చి : 06 బుధవారం సంపుటి : 28 సంచిక : 51


### ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన

# బందోబస్త్

- ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి





(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండవ టన్నెల్ నిర్మాణం పూర్తయి దానిని జాతికి అంకితం చేసేందుకు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి దోర్నాల పర్యటనకు పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశారు. హెలి ప్యాడ్, వి. ఐ.పి రూట్ బందోబస్త్, పైలాన్ ప్రదేశం, ఫోటో గ్యాలరీ, టన్నెల్ సొరంగం, సమా వేశం ప్రదేశాన్ని, పార్కింగ్ ప్రాంతాలను జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి, పకడ్బందీ భద్రతతో విధులు నిర్వహించాలన్నారు. బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి సెక్టార్ వారీగా విధులను కేటాయించడం జరిగింది. ప్రతి ఒక్కరు కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరయ్యి ఉం డాలని,ఈ కార్యక్రమానికి వచ్చే విఐపిల వాహనాలను కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసేంత వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్, ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ఎస్పీ తెలిపారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని, ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ ప్రాంతం కాబట్టిఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలని ప్రజ లను కోరారు.ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలిప్యాడ్ నుండి టన్నెల్ సొరంగం ప్రాంతం వరకు నిర్వహించిన సి.యంకాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్య వేక్షించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు తెలియ చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగ కుండా పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని 2లో

### మోసానికి సిద్ధమైన

# సీఎం జగన్





- పూర్తి కాని వెలుగొండ ప్రాజెక్ట్ ను పూర్తయ్యిందని ఆవిష్కరించడం ఏంటి జగన్ సార్
- మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి విమర్శలు

అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రజలను మోసం చేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం అయ్యారని పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసినట్లు కలరింగ్ ఇచ్చి ప్రారంభోత్సవానికి రావడం ఏంటని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి 2లో

## ఒకరిగా ఉంటూ రెండుగా వ్యవహరిస్తున్నారా..!

- వేరుగా ఉంటూ ఆధిపత్యం కోరుతున్నారా!!
- గణేష్ రెడ్డి యూత్ తో బట్ట బయలు అయిన వైసిపీ విభేదాలు



7లో

# తాటిపర్తి కృషితో ట్యాంకర్ బిల్లులు మంజూరు

అగ్ని న్యూస్,పెద్దారవీడు: యర్రగొండపాలెం నియోజకవర్గంలో కొంతకాలంగా ట్యాంకర్ ల బిల్లులు మంజూరు కాక వైసిపి నాయకులు ఆర్థికంగా నష్టపోయి,నానా ఇబ్బందులు పడ్డారు.పెండింగ్ లో ఉన్న తాగునిటీ ట్యాంకర్ బిల్లుల సమస్యను, నిర్వాహకుల ఇబ్బందులను నియోజకవర్గ సమన్వయకర్తగా తాటిపర్తిచంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించాక పలుమార్లు ప్రభుత్వం, అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.తాత్కాలికంగా సొంత నిధులతో ట్యాంకర్లు తోలుతూ, మరో పక్క బిల్లులు మంజూరు చేయుటకు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్రకృషి చేయడంతో నేడు ప్రభుత్వం ఆ బిల్లులను చెల్లించడం జరిగింది.చెప్పినట్లుగా బిల్లులు చెల్లించిన ప్రభుత్వానికి, సమస్య పరిష్కారం అయ్యేలా కృషిచేసిన చంద్రశేఖర్ నిబద్ధత పై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన బందోబస్త్

ముందస్తు చర్యలు తీసుకోవాలని,కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతం కాబట్టి ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలనిప్రజలను కోరారు.ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ఈ బందోబస్త్ నిమిత్తం ముగ్గురు ఎఎస్పీలు, ఆరు మంది డిఎస్పీలు, 26 మంది సిఐలు,ఆర్ఐలు, 62 మంది ఎస్సైలు, 138 మంది ఎఎస్సైలు,హెడ్ కానిస్టేబుళ్ళు,324 మంది కానిస్టేబుళ్ళు, 53 మంది ఉమన్ కానిస్టేబుళ్ళు, 228 మంది హొంగార్డులు, మొత్తం 885 మంది మరియు 16 స్పెషల్ పార్టీస్ కేటాయించామని ఎస్పీ తెలిపారు.

# మోసానికి సిద్ధమైన సీఎం జగన్

విమర్శించారు మంగళవారం ఆయన పట్టణ పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టుకు పూర్తయినట్టు చూపించి పైలాన్ ను ఆవిష్కరించటం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో వెలిగొండ ప్రాజెక్టు దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని, గత 4 సంవత్సరాల 11 నెలల వైసిపి ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేక ప్రజలకు సమాధానం చెప్పలేక ఎన్నికలు వస్తున్నాయి అని గ్రహించి ప్రాజెక్టు పూర్తి అయినట్టు కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కొన్ని ప్రశ్నలు స్పందించారు.రెండవ టన్నెల్ 5 మీటర్ల వ్యాసార్థమే త్రవ్వి పూర్తయినట్టు కలరింగ్ ఇవ్వడం నిజమా? కాదా ? నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ డబ్బులుఇప్పటికి ఇవ్వకుండా ప్రాజెక్టు పూర్తయిందని చెప్పడం వాస్తవమా?కాదా ? కీలకమైన ఫీడర్ కెనాల్ కు లైనింగ్ పనులు పూర్తి చేశారా? లేదాసొరంగంలో ఉన్న మట్టిని పూర్తిగా తొలగించారా? లేదాపైవన్నీ పూర్తి చేయకుండా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసామని చెప్పి ప్రాజెక్టును ప్రారంభించినట్టు పైలాన్ ఆవిష్కరించడం ప్రజలను పూర్తిగా వంచించడమేనని అన్నారు.ఈ వైసీపీ పాలలో రాష్ట్రంలో విధ్వంసం మిగిలింది తప్ప ఎక్కడైనా మచ్చుకు కూడా అభివృద్ధి కనిపించడం లేదు అని అన్నారు.వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయబోయేది వచ్చే తెలుగుదేశం ప్రభుత్వమేనని ప్రజలు వైసిపి నాయకుల మోసపు మాటలు నమ్మకుండా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు.విలేకరుల సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున,పట్టణ అధ్యక్షుడు మౌలాలి, కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, గులాం, ఆలంపల్లి శ్రీనివాస్,చిలకపాటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,తర్లుపాడు:మండలంలోని మంగళ కుంటకు చెందిన రాచకొండ గాలెయ్య(65) గుండె పోటుతో సోమవారం రాత్రి మరణించారు.విషయాన్ని స్థానిక సర్పంచ్ గుమ్మా రాజేంద్ర ప్రసాద్,ఎంపీపీ భూ లక్ష్మీ రామ సుబ్బారెడ్డి ద్వారా మార్కాపురం నియోజక వర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి,ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు తెలిపారు. వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు ,ఎంపీపీ ని ఆదేశించారు.ఎంపీపీ భూలక్ష్మీ రామ సుబ్బారెడ్డి,స్థానిక సర్పంచ్ గుమ్మా రాజేంద్ర ప్రసాద్, పార్టీ నాయకులు శివన్నారాయణ రెడ్డి, మృతుని కుటుంబ సభ్యులను కలసి సానుభూతి తెలిపి పార్థివదేహానికి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే అన్నా రాంబాబు అందించిన ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు.కుటుంబానికిఅండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# సీఎం పర్యటనను జయప్రదం చేయండి

## - వైకాపా ఇన్ఛార్జ్ చంద్రశేఖర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల కళ నెరవేరే సమయం ఆసన్నమైందని బుధవారం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారనీ, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చి సిఎం జగన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయనపిలుపునిచ్చారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :



## 20 వార్డుల ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం



అగ్ని న్యూస్,గిద్దలూరు:నగర పంచాయతీ కౌన్సిలర్లు, కన్వీనర్లు కో–కన్వీనర్ లు 20 వార్డుల ముఖ్యమైన నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో గిద్దలూరు ఇంచార్జ్, మార్కాపురం శాసన సభ్యులు కుందురు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరినీ కలుపుకుని వెళ్తామని, అందరూ వై సి పి కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. గిద్దలూరు నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్డీ రామకృష్ణ, కౌన్సిలర్స్ మనం బాలిరెడ్డి, లొక్కు రమేష్ బాబు, లక్ష్మీదేవి,డేమ శ్రీరాములు, పెద్దవలి , డానియల్, వైసిపి నాయకులు శంకర్ నాయుడు మస్తాన్వలి, ముద్దర్ల శ్రీను, భాష వైసిపి కార్యకర్తలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 10 న జరగబోయే సిద్ధం సభను విజయవంతం చేయాలి




అగ్ని న్యూస్, కొనకనమిట్ల: ఈ నెల 10 వ తారీఖున జరగబోయే సిద్ధం సభకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కొనకనమిట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ గ్రామానికి వెళ్లి కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉడుముల గురువారెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ ,జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల ఇంచార్జి చెన్నారెడ్డి,జే సి యస్ కన్వీనర్ పెద్ద వెంకటరెడ్డి,మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చిరుగురి కోటేశ్వరరావు,విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనూ, చినమనగుండం సర్పంచ్ మురళి,సీసీకేర్ శ్రీనివాసులు రెడ్డి,ఉప సర్పంచ్గాడి కోనేటి రెడ్డి పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పేదలు...అనాథలకు 25 శాతం సీట్లు





- ఒకటో తరగతికి వర్తింపు 5 నుంచి దరఖాస్తులు
- గ్రామ వార్డు సచివాలయాలు, మీసేవ కేంద్రాలు, యం ఈ ఓ కార్యాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ

అగ్ని న్యూస్,మార్కాపురం: ఉచిత విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం మార్కాపురం మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు అనాథలు, దివ్యాంగులు, సామాజికపరంగా,ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మండల విద్యాశాఖ అధికారులు బి రామదాసు నాయక్ ,టి శ్రీనివాసులు తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మండల పరిధిలోని విద్యార్థులకు 25 శాతం కోటా కింద ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశం పొందడానికి దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరించనున్నట్లు వారు తెలిపారు. ఈనెల 25వ తేదీ లోగా దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా సమర్పించాలని ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీ నుంచి మార్చి ఒకటి వరకు మండలంలోని 17 ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టం కింద 25 శాతం సీట్లు కేటాయించేందుకు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తల్లిదండ్రులు అన్ని గ్రామ వార్డు సచివాలయాల ద్వారా నెట్ సెంటర్ల ద్వారా మీసేవ కేంద్రాల ద్వారా, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల ద్వారా ఆన్లైన్ దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. స్టేట్ సిలబస్ పాఠశాలల్లో చేరడానికి 2024 జూన్ 1 నాటికి ఐదు సంవత్సరాల నిండిన వారై ఉండాలని, సిబిఎస్ఇ పాఠశాలల్లో చేరడానికి 2024 ఏప్రిల్ ఒకటి నాటికి ఐదు సంవత్సరాలు నిండినవారై ఉండాలని వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1.20 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల వారికి 1.44 లక్షల లోపు మించ కూడదు అన్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 180 04258599 సంప్రదించాలని వారు కోరారు. విద్యార్థి ఆధార్ కార్డు, విద్యార్థి పేరెంటు యొక్కఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు కరెంట్ బిల్లు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ కాఫీఆఫ్ రెంట్ అగ్రిమెంట్,బియ్యం కార్డు అడ్రస్ తహసిల్దార్ ధ్రువీకరణ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సర్టిఫికేట్ లు అడ్మిషన్ కొరకు కావలసిన డాక్యుమెంట్లు అని వాటితో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



## సిఎం జగన్ ను గెలిపించడం లో విశ్వ బ్రాహ్మణులు ముందుంటారు

### - సంఘం నాయకులు

అగ్ని న్యూస్, గిద్దలూరు: వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించడం కోసం విశ్వ బ్రాహ్మణులు ముందు ఉంటారని సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం జరిగిన విశ్వ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి ,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గొనుగుంట రజని కి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాస్ ఆచారి ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గం లో ఉన్న విశ్వబ్రాహ్మణ సమస్యలను వివరించారు. అలాగే బీసీ లకు రేపటి రోజు గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త నాగార్జున రెడ్డి ని కలిసి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ లో ఉన్నటువంటి సమస్యలను మరియు బీసీల సమస్యలని త్వరగా పరిష్కరించలని కోరుతూ వైఎస్ఆర్సిపి గిద్దలూరు నియోజకవర్గ సాంస్కృతిక విభాగ కార్యదర్శి, బీసీ సంఘాధ్యక్షుడు, రాచర్ల మండలం విశ్వబ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి కమ్మరి రాజు ఆచారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోవింద ఆచారి, నాగ బ్రహ్మచారి, రామచంద్ర చారి నారాయణ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కమీషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ లు



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మున్సిపల్ కమిషనర్ కిరణ్ ని పలువురు మునిసిపల్ కౌన్సిలర్ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కమీషనర్ ని కలిసిన వారిలో కౌన్సిలర్స్ కరిముల్ల, సిరాజ్, బుస్సెట్టీ నాగేశ్వరరావు, చిన్న షేక్ష , వార్డు ఇంచార్జీలు ఉత్తమ్ కుమార్, కరింభాష, కరింషా ఉన్నారు.

## పట్టణం లో ప్రారంభమైన మన కోసం మన కందుల





అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణం లోని 17వ బ్లాక్ లో మన కోసం – మన కందుల అనే కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ,జనసేన లు శ్రీకారం చుట్టాయి. మంగళవారం సాయంత్రం 17వ బ్లాక్ లో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి, ఆయన సతీమణి కందుల వసంతమ్మలు ప్రచారం నిర్వహించారు. తెదేపా, జనసేన నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలనువివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్,గఫార్, మౌలాలి, ఆలంపల్లి శ్రీనివాస్, పఠాన్,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెలిగొండ నీళ్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళతామన్న హామీ ఏమైంది?


- సిఎం జగన్ కు బిజెపి నేత డాక్టర్ ఏలూరి సూటి ప్రశ్న

అగ్ని న్యూస్,అమరావతి: ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి విమర్శించారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయన సిఎం జగన్ పై పలు విమర్శలు చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. నీళ్లు ఇచ్చిన తరువాతే ఎన్నికలకు వెళతామని సీఎం జగన్ ఇచ్చిన హామీని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రెండేళ్ల కిందట మార్కాపురంలో ఈబీసీ నేస్తం నిధులు విడుదల సందర్భంలో వెలుగొండ ప్రాజెక్టు నుంచి నీళ్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళతామని సీఎం జగన్ హామీ ఇచ్చారని చెప్పారు. అయితే సాధారణ ఎన్నికల నేపథ్యంలో హడావిడిగా, అసంపూర్తిగా పనులు చేసి నీళ్ళు ఇవ్వకుండానే ప్రాజెక్టును ప్రారంభించడం సరికాదని తప్పుపట్టారు. పశ్చిమ ప్రకాశం ప్రాంత వాసులకు జగన్ ఇచ్చిన మాట తప్పారని.. మడమ తిప్పారని.. ఆయన విమర్శించారు.కేవలం టన్నెల్ల నిర్మాణం మాత్రమే పూర్తిచేసి అప్రోచ్ కాలువల పునర్నిర్మాణం గాలికి వదిలేశారని విమర్శించారు. అంతేకాకుండా టన్నెల్ బోరింగ్ మిషన్ ని కూడా బయటికి తీసుకురాకుండా ప్రారంభించడం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు మీద వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ,అందుకు ఉదాహరణలు ఇప్పటివరకు ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేకపోవడం, అదేవిధంగా కాలువలు నిర్మాణం అసంపూర్తిగా ఉండటమే అన్నారు.. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కాలువల నిర్మాణాన్ని పూర్తి చేసి ఆ తరువాతే ప్రాజెక్టును జాతికి అంకితం చేయాలని సూచించారు.. లేనిపక్షంలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే పశ్చిమ ప్రకాశం ప్రాంత వాసులు తీవ్ర నీటి ఎద్దడికి గురి అవుతున్నారని ఆయన ఆరోపించారు. గత టిడిపి ప్రభుత్వం, ఇప్పటి వైకాపా ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని 2017 లోనే పూర్తి కావలసి ఉన్న ఈ ప్రాజెక్టు మరో ఏడేళ్లు పట్టడం వారి నిర్లక్ష్యానికి నిలువుటద్దం అన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో జంకె సమీక్ష



అగ్ని న్యూస్, దోర్నాల:రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు ను జాతికి అంకితం చేసేందుకు నేడు దోర్నాల కు వస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, రాష్ట్ర ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మంగళవారం దోర్నాల కొత్తూరు లోని వెలుగొండ ప్రాజెక్టు అతిథి గృహంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మార్కాపురం సబ్ కలెక్టర్,ఇతర అధికారులను కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం కోసం పలు సూచనలు చేశారు.
















# సిఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న

## ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, యర్రగొండపాలెంఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, నియోజకవర్గ నాయకులు...

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# బీజేపీ అభివృద్ధి కి పాటుపడదాం - ఓబీసీ మోర్చా



అగ్ని న్యూస్,గిద్దలూరు: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ సూచనల మేరకు మంగళవారం గిద్దలూరు నియోజకవర్గం గిద్దలూరు పట్టణం లోని శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో యాదవ సామాజిక వర్గం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి తెలియచేశారు. ఈ సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గ కో కన్వీనర్ రాములు యాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుగ్గాని వరప్రసాద్ యాదవ్ నాయకత్వం వహించారు. ఈ సమావేశానికి ఓబీసీ మోర్చా బీసీ అధ్యయన కమిటీ 56 బి సి కార్పొరేషన్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కేతిగుంట్ల సుబ్బారాయుడు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి జే వి నారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు బి వి రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ శంకర్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ గౌడ్ ,ప్రకాశం జిల్లా ముస్లిం మైనార్టీ అద్యక్షులు ఖాదర్ వలి , పట్టణ ఉపాధ్యక్షులు రమణ, భారతీయ జనతాపార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఒకరిగా ఉంటూ రెండుగా వ్యవహరిస్తున్నారా..!

అగ్ని న్యూస్, తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడులో వైసీపీ నాయకుల మధ్య ఆధిపత్య పోరు పరాకాష్ట కు చేరింది. అంతా బాగానే ఉంది,ఏక చక్రాధిపతిగా వైసిపీ క్యాడర్ ను ఒకటిగా చేస్తూ వచ్చే ఎన్నికల నాటికి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇస్తుందన్న తరుణంలో ఇరువురి నాయకుల మధ్య సఖ్యత కుదరకపోవడం ఖంగు తినే విషయం. మండలంలో వైసిపీ కి గతం లో ఏపార్టీకి లేనంతగా ప్రజాప్రతినిధులు గా మార్కాపురం నియోజకవర్గం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండలం తర్లుపాడు. దీనిలో భాగంగానే మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పని చేసినంత వరకు బట్ట బయలు కానీ అంతరంగిక పోరు అన్నా రాంబాబు నియోజకవర్గం లో అడుగు పెట్టగానే తర్లుపాడు మండల వైసిపీ నాయకుల అంతర్గత పోరు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.జగనన్న ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి అయిదు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో మండల అదినాయకత్వం స్థానిక ఎమ్మెల్యే తో అంటిపెట్టుకోవటానికే సరిపోయిందే తప్ప పార్టీని ఆదరించి అభిమానించిన నాయకులను, కార్యకర్తలను అణచివేసి దూరం చేసారంటు చర్చించు కుంటున్నారు.ఈ పరిణామల నేపథ్యంలో తర్లుపాడు మండల కేంద్రం లో ఒకరికిగా ఉన్న నాయకత్వం లో ఇద్దరుగా అన్నట్లుగా కనిపిస్తుంది. నాయకులను, కార్యకర్తలను దూరం పెట్టారంటు ఒకరు... ఆదరించలేదని ఇంకొకరు, గుర్తింపు లేదని మరొకరు నియోజకవర్గం ఆదినాయకత్వానికి విన్నవించుకోగా కొంతమంది ప్రజాప్రతినిధులు రాజీనామాలతో తమ మనసులోని భావాలను పార్టీ నాయకులకు తెలిసివచ్చేలా వ్యవహరిస్తున్నారు.అసలు రాజీనామాలకు, అసంతృప్తులకు బుజ్జగించే పని అదినాయకత్వం కంటే పార్టీని ఆదరించే వారే చొరవ చూపే పరిస్థితి నెలకొంది.అదినాయకత్వానికి ఆధిపత్యంలో అధిపతి ఎవరా అన్నట్లుగా ఉంటూ ఒక్కరిగా ఉంటూ ఇద్దరిగా వ్యవహరిస్తున్నారా లేకా ఇద్దరిలో ఒకరు అధిపతిగా ఉండాలనుకుంటున్నారా ఇది దేనికి సంకేతం!!!

## గణేష్ రెడ్డి యూత్ తో బయటపడ్డ అంతర్గత పోరు...

మండల కేంద్రం లో రథోత్సవం స్వామి వారి బ్యానర్ తో మొదలైన అసమ్మతి ...ప్రజాప్రతినిధుల రాజీనామాలకు దారి తీసి నాయకుల బుజ్జగింపు వరకు కొనసాగింది. ఎన్నో రోజులుగా పార్టీలో ఒకరి మధ్య ఒకరికి సఖ్యత కుదరక పోవటానికి సర్దుకు పోక పోవటానికి సర్ది చెప్పి చేసే మండల నాయకత్వం అలసత్వం వల్లనే ఈ పరిణామల తీరు అన్నట్లుగా కనపడుతుందని పార్టీ విశ్లేషకుల భావం. మరి ఎన్నికల నాటికి వైకాపా లోని అంతర్గత విభేదాలు కుదురుకుంటాయా? లేక ముదిరి పాకానపడి మొదటికే మోసం చేస్తాయా.. వేచి చూడాల్సిందే.





ఓం నమః శివాయ

# శ్రీ పట్టాభిరామస్వామి వారి దేవస్థానం

చింతల గ్రామం, దోర్నాల మండలం

శ్రీశైలం పాదయాత్ర చేయు స్వాములకు

## అన్నదాన కార్యక్రమం

తేది : 29-02-2024 నుండి 08-03-2024 వరకు
గురువారం శుక్రవారం



కీ॥శే॥ పోలెబోయిన ఏడుకొండలు

స్థలం : చింతల, తుమ్మలబైలు, ఆంజనేయస్వామి గుడి

శివదీక్ష సేవా సంఘం - మార్కాపురం

సెల్ : 9347311939, 9985288499



కీ॥శే॥ పసుపులేటి మల్లికార్జున (శంకుస్వామి)

08596 - 223005
8790373006


# బాలాజి ఇన్ లాడ్జి


A.C. Dining Hall

మార్కాపురం, ప్రకాశంజిల్లా







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)